www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 291 | పేజీలు : 5 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | సోమవారం 01-07-2024

MHR TV
www. mhrtv.com

## ఉపాధి లెక్కలు తేల్చాలి

- ఉపాధి పని దినాల్లో భారీ పెరుగుదల
- గతంతో పోలిస్తే రాష్ట్రంలోని 18 జిల్లాల్లో అధికం
- విస్మయం వ్యక్తం చేసిన కేంద్రం
- సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్రానికి ఆదేశం
- త్వరలో కేంద్ర బృందాలను తనిఖీలకు పంపించాలని నిర్ణయం



**న్యూఢిల్లీ జూన్ 30:** తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో మునుపెన్నడూ లేని రీతిలో ఉపాధిహామీ పనిదినాలు పెరగడంపై కేంద్ర ప్రభుత్వం విస్మయం వ్యక్తం చేసింది. ఇందుకు గల కారణాలు తెలుపుతూ సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. త్వరలో కేంద్ర బృందాలను తనిఖీకి పంపించాలని నిర్ణయించింది. ఏప్రిల్ లో ఉపాధిహామీ పనులు రాష్ట్రంలో ప్రారంభమయ్యాయి. ఆ నెలతో పాటు మే, జూన్ లలోనూ భారీగా పనిదినాలు నమోదయ్యాయి. ఏప్రిల్ లో 19,89,740 మంది కూలీలకు 4,27,09,616 పనిదినాలు, మేలో 22,08,256 మందికి 4,29,91,467, జూన్ లో ఈ నెల 20 వరకు, 10,86,155 మందికి 85,60,952 పనిదినాలు కల్పించినట్లు నమోదైంది. ఉపాధిహామీ కూలీలు, పనిదినాలు రోజువారీగా నమోదవుతాయి. వాటి ఆధారంగా కేంద్రం చెల్లింపులు చేస్తుంది. ఈ మేరకు గత నెల 20 వరకు నమోదైన పనిదినాల సంఖ్య పెరుగుదల అసాధారణంగా ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలో గణాంకాల నమోదు, ఎక్కువ మొత్తంలో కూలీలకు చెల్లింపులపై కేంద్రం ఆరా తీసింది. 2004 నుంచి ఇంతవరకు జరిగిన పనులను పరిశీలించింది. గత ఏడాది కంటే, జిల్లాల వారీగా, వరంగల్ లో 232 శాతం, ములుగులో 231, కామారెడ్డిలో 229, ఖమ్మంలో 218, కరీంనగర్ లో 217, సిద్దిపేటలో 200, పెద్దపల్లిలో 191, జోగులాంబ గద్వాలలో 187, రాజన్న సిరిసిల్లలో 181, మంచిర్యాలలో 180, హనుమకొండలో 178, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్లలో 169, జగిత్యాలలో 168, భద్రాద్రి కొత్తగూడెంలో 156, జనగామలో 155, మహబూబాబాద్, నిజామాబాద్ లో 151 శాతం చొప్పున పనిదినాలు పెరిగినట్లు నమోదైంది. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తెలంగాణ మిగతా 2 లో..


## సర్పంచ్‌ల మొర వినేదెవరు..?

- కరీంనగర్ జిల్లాలో పేరుకు పోయిన పంచాయతీ బిల్లులు
- పదవీకాలం ముగిసి ఆరు నెలలైనా మంజూరు కాని నిధులు
- అప్పులు తెచ్చి అభివృద్ధి పనులకు వెచ్చింపు
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించాలని విజ్ఞప్తి

| 2



గతల ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి బిల్లులు మంజూరు చేయకపోవడంతో మాజీ సర్పంచ్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదవికాలం ముగిసి ఆరు నెలలవుతున్నా నిధులు విడుదల కాలేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటి సర్కారైనా స్పందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# సర్కారు వారి స్థలం..

## చోరబాటు చట్టరీత్యా నేరం

- ప్రభుత్వ భూముల కబ్జాపై సర్కార్ నజర్
- రోజురోజుకూ పెరిగిపోతున్న కబ్జాలకు అడ్డుకట్ట
- స్పెషల్ వింగ్ ఏర్పాటుకు సీఎం రేవంత్ నిర్ణయం
- ప్రత్యేక అధికారాలు ఇవ్వనున్న ప్రభుత్వం
- గ్రేటర్‌తో పాటు శివారు ప్రాంతాల్లో స్థలాల పరిరక్షణే ధ్యేయం
- అక్రమార్కుల అరాచకాలకు కళ్లెం
- సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో టీమ్
- త్వరలో జీవో జారీ చేసేందుకు సన్నాహాలు

**హైదరాబాద్, జూన్ 30, (ప్రజాస్వరం):** ప్రతి ఒక్కడి కన్ను సర్కార్ భూమిపైనే.. ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం. ఇది మనం రెగ్యులర్ గా చూస్తునే ఉంటాం. మొన్నటి మియాపూర్ ఉదంతం కూడా సేమ్ ఇలాంటిదే.. అందుకే సర్కార్ ఈ కబ్జాలపై సీరియస్ గా ఫోకస్ పెట్టింది. అలాంటివాటికి చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇంతకీ ఏంటా విభాగం.. ఆ వింగ్ చేసే పని ఏంటి? కబ్జా... ఈ పదం రోజూ కాకపోయినా.. వారానికి ఒకసారైనా మనం పలకడమో.. వినడమో.. చూడటమో చేస్తాం. మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కబ్జాకు కాదేది అనర్హం అన్నట్టుగా ఉంది. ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ రాత్రికి రాత్రే బోర్డులు పాతేయడం కామన్ అయింది. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ నిందితులే కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి కోర్టుల్లో ఆ కేసులు పెండింగ్ గా ఉంటున్నాయి. దాంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని ఎందుకూ వినియోగించుకోలేకపోతోంది. ఇక మరికొందరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు. మొన్నటి మియాపూర్ ఉదంతమే అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ పేదలకు భూములు పేరుతో ప్రభుత్వ ఆస్తిని కబ్జాకు పెట్టేశారు మళ్లీ పోలీసులు ఎంటరై వారిని అక్కడి నుంచి పంపించాల్సి వచ్చింది. మూడు నాలుగు రోజుల పాటు పోలీసులు అక్కడే పికెట్ ఏర్పాటు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అందుకే సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో స్పెషల్ వింగ్ ఏర్పాటుకానుంది. ఆస్తుల పరిరక్షణ విభాగం పేరుతో ప్రత్యేక వింగ్ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపనుంది. సదరు అధికారి నేరుగా పురపాలకశాఖ కార్యదర్శికి లేదా సంబంధిత శాఖ మంత్రికి రిపోర్ట్ చేస్తారు. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ వింగ్ కు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వనుంది. ఎందుకంటే కబ్జాలపై రెవెన్యూ అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు. కానీ ఇతరత్రా పనుల వల్ల పూర్తిస్థాయిలో దానిపై ఫోకస్ పెట్టడం లేదు. అదే ప్రత్యేక విభాగం ఏర్పాటు అయితే ఆ వింగ్ ఎప్పుడూ ఆ పని మీదే ఉంటుంది.కబ్జాలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలకు సిఫారసు చేస్తారు. అలాంటి భూములను గుర్తించి రక్షిస్తారుప్రస్తుతం గ్రేటర్ తో పాటు హెచ్ఎండీఏ పరిధిలో భూముల ధరలు విపరీతంగా ఉన్నాయి. ఎకరం భూమి ధర కోట్ల రూపాయలు పలుకుతుంది. ధరలు పెరగడంతో కబ్జాలు కూడా పెరుగుతున్నాయి. బడాబాబులు రాజకీయ పలుకుబడితో ఇప్పటికే సర్కారు భూములను కబ్జా చేశారు. ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న ప్రైవేట్ ల్యాండ్ ను కొనుగోలు చేస్తారు. తర్వాత మిగతా 2 లో..




## ఆకర్ష్ లేని బీజేపీ

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బలం పెంచుకుంటున్న కాంగ్రెస్
- ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి జోష్ మీదున్న కమలం పార్టీ
- అయినా చేరికలపై దృష్టి సారించని నాయకత్వం
- బీజేపీలో చేరేందుకు పలువురు ఎమ్మెల్యేల ఆసక్తి
- అడ్డుగా మారిన 'రాజీనామా' నిబంధన

**హైదరాబాద్, జూన్ 30, (ప్రజాస్వరం):** రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ? తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారధి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డిని జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంచార్జిగా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్ట్రానికి దూరం గా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి మిగతా 2 లో..

## ఫ్రీ హ్యాండ్..



- ప్రజాప్రయోజనాల నిర్ణయాలను సొంతంగా తీసుకోవాలి
- ప్రతీ అంశాన్ని నా దృష్టికి తేవాల్సిన అవసరం లేదు
- అందరి భాగస్వామ్యంతో పాలన సాగించాలి
- గత ప్రభుత్వంలాగా ఒక్కరి చేతుల్లో అధికారం ఉండొద్దు
- మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సూచన
- టీడీపీ నేతల్లో హర్షాతిరేకం

| 2

# ఉపాధి పని దినాల్లో భారీ పెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)
గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. కేంద్రం ఉపాధిహామీ కూలీల వేతనాలను పెంచిన నేపథ్యంలో తెలంగాణలో మునుపెన్నడూ లేనిరీతిలో పనిదినాలు నమోదయ్యాయని, గతంతో పోలిస్తే 18 జిల్లాల్లో పెరుగుదల శాతం ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నామని, ఇలా పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలను వెల్లడిస్తూ సమగ్ర నివేదికను కేంద్రానికి అత్యవసరంగా పంపించాలని ఎన్ఆర్ ఈజీఎస్ ఉప కార్యదర్శి ఆశీశ్ గుప్తా లేఖ



రాశారు. దీంతోపాటు గత నెల 24న ఉపాధిహామీ పనుల తీరుపై తాము జారీచేసిన ఉత్తర్వులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని సూచించారు. ఈ మొత్తం అంశాలకు సంబంధించి నివేదిక అందిన తర్వాత కేంద్ర బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది.

**కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం లేఖలు..**

కేంద్రం లేఖపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ఆ 18 జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాసింది. ఆయా జిల్లాల్లో పనిదినాలు పెరగడానికి నిర్దిష్ట కారణాలు తెలియజేయాలని సూచించింది. కేంద్ర బృందాలు వచ్చేనెల మొదటి వారంలో తనిఖీలకు వస్తున్నందున సంబంధిత రికార్డులను భద్రపరుచుకోవాలని ఆదేశించింది. ఆయా పనులకు సంబంధించి గ్రామసభల తీర్మానం, పనుల నిర్వహణకు నిరభ్యంతర పత్రం, పనులకు బోర్డులు, అంచనా వ్యయాలు, ఎంతమందికి పని కల్పించింది. పనిదినాలెన్ని. తదితర వివరాలతో పాటు పని ప్రారంభించడానికి ముందు, ముగిసిన తర్వాత తీసిన ఫొటోలను పంపించాలని ఆదేశించింది..

# ఆకర్షణ లేని బీజేపీ




(మొదటి పేజీ తరువాయి)
కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్ లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని మరికొందరు గుర్తు చేస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న కాషాయ దళానికి పార్టీలో నెలకొన్న స్తబ్ధత కొంత ఇబ్బందికరంగా మారింది. పార్టీ అధిష్టానం త్వరితగతిన నిర్ణయం ప్రకటిస్తే, లోకల్ బాడీ ఎలక్షన్స్ లో సత్తా చాటవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చు కునేపనిలో పడింది. ఈ సందర్భంలో బీజేపీ ఏం చేయబోతుంది..? ఆపరేషన్ ఆకర్ష్ చేపడతారా ? లేదా ? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ స్థానంలో నిలబడాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ పెట్టుకున్న టార్గెట్ అచీవ్ చేయడానికి ఇది క్లిష్ట సమయమనే చెప్పవచ్చు. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన 35 శాతం ఓట్లను కాపాడుకోవడం బీజేపీ ముందున్న సవాల్ . పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి బీజేపీ సిద్ధాంతాలు, మోదీ నాయకత్వంపై నమ్మకమున్న వారు పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని ఇప్పటికే రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఐదారుగురు బీజేపీలోకి వస్తారని జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే బీజేపీ ఫోకస్ మాత్రం ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ మీద లేదనే చెప్పాలి. కొత్త అధ్యక్షుడు వచ్చాక ఆయన చూసుకుంటారులే అన్నట్లు మిగతా నేతలు ఉన్నారు. కాంగ్రెస్ లో చేరలేని పరిస్థితి ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయజెండా వైపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరాలంటే మాత్రం వారికి ఓ కండిషన్ అడ్డు వస్తోంది. ఎమ్మెల్యేలు బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాలనేది పార్టీ కండిషన్. గతంలో కమలం పార్టీలో చేరిన వారంతా అలానే వచ్చి బై ఎలక్షన్ ఎదుర్కొన్నవారే. మరీ ఇప్పుడు ఆ కండిషన్ కు కాస్త బ్రేక్ ఇస్తుందా లేక రాజీనామా చేసి రావాల్సిందే అంటుందా అన్న ప్రశ్న కూడా బీజేపీ వైపు చూసే నేతలను సందిగ్ధంలో పడేసింది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ను ఎలా చూస్తుందో వేచి చూడాలి..!

# సర్కారు వారి స్థలం

(మొదటి పేజీ తరువాయి)
ఆ ప్రభుత్వ భూమికే సున్నం పెట్టాలని చూస్తారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బందితో మిలాఖతై రికార్డులను సైతం తారుమారు చేస్తారు. కానీ ఇప్పుడు అవన్నీ కుదరవు.స్పెషల్ వింగ్ వారిపై ఉక్కుపాదం మోపనుంది. ప్రభుత్వ నిర్ణయంతో కబ్జాకోరులకు దడ మొదలైంది. ఇప్పటికే కబ్జాలకు పాల్పడిన అక్రమార్కులకు గుబులు పట్టుకుంది. ఇన్నాళ్లూ.. తమకున్న రాజకీయ పలుకుబడి, పరపతిని అడ్డం పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా సీరియస్ గా ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు కూడా కఠినంగా వ్యవహరించనున్నారు. సో బీకేర్ ఫుల్.. ల్యాండ్ గ్రాబర్స్.

## ఒడిశా రథ జాతరకు 315 ప్రత్యేక రైళ్లు

**భువనేశ్వర్ జూన్ 30:** ఒడిశాలో జులై 6 నుంచి 19 వరకు 315 స్పెషల్ ట్రెయిన్స్ నడుపనున్నారు. పూరీ నుంచి ఈ ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు. వీటిని రథ జాతర కోసం నడుపనున్నారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝీ, ఆయన డిప్యూటీలైన కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ప్రవతి పరింద లకు శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశం సందర్భంగా తెలిపారు.పర్వదినం వేళ 15 వేల మంది భక్తుల కోసం వసతి కూడా కల్పించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే నడిపే ఈ ప్రత్యేక రైళ్లు బాదంపహాడ్, రూర్కెలా, బలేశ్వర్, సోనెపూర్, దాస్ పల్లా, జగన్నాథ్ రోడ్, సంబల్ పూర్, కేందు



ఝర్ గఢ్, పారాదీప్, భద్రక్, అంగుల్, గునుపూర్, బంగిడిపోసి వంటి వివిధ స్టేషన్లలో ఆగు తాయి. గుండిచా జాతర, సంధ్యా దర్శ నం, బహుదా జాతర, సునావేష, రథ జాతర అధర్పణ వంటి ఆచార కార్యక్ర మాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు.




# ఫ్రీ హ్యాండ్..

- ప్రజాప్రయోజనాల నిర్ణయాలను సొంతంగా తీసుకోవాలి
- ప్రతీ అంశాన్ని తన దృష్టికి తేవాల్సిన అవసరం లేదు
- మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ, జూన్ 30, (ప్రజాస్వరం):** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పటి సర్కార్ కు మధ్య పోలికలు వస్తుంటాయి. అయితే గత ప్రభుత్వంలో పాలన అంతా ఏకపక్షంగా సాగిందన్న విమర్శలున్నాయి. కొందరి చేతుల్లోనే పాలన ఉందన్నది అందరూ అంగీకరించే విషయమే. అన్ని శాఖలకు మంత్రులున్నా, లెక్కకు మించి డిప్యూటీ చీఫ్ మినిస్టర్లున్నా వారంతా ఉత్సవ విగ్రహాలేనంటూ ఆరోపణలు వినిపించాయి. సకల శాఖల మంత్రి అంటూ కోటరీ నేతలపై విమర్శలు కూడా పెద్దఎత్తున వినిపించాయి. అంటే గత వైసీపీ ప్రభుత్వం లో మంత్రులకు స్వేచ్ఛ లేదు. స్వతంత్రంగా తమ శాఖలో నిర్ణయాలు తీసుకునే అధికారం కూడా లేదు. గత ప్రభుత్వ హయాం లో... అధికారి బదిలీ కావాలన్నా సీఎం పేషీనో, సకల శాఖల మంత్రినో సంప్రదించాలన్నది నాటి ప్రభుత్వం లో వినిపించే విమర్శలు. కాకుంటే పదవి కావడం, పేరు ముందు మంత్రి ఉండటం, ప్రోటోకాల్ కూడా ఉండటంతో మంత్రులు గత పాలన లో కిమ్మనలేదు. తమకు అవసరమైన పనులు తాము తీసుకోవాలంటే అందుకు కొందరి అనుమతి తీసుకోవాల్సి వచ్చేది. బదిలీల నుంచి ముఖ్య నిర్ణయాలను తీసుకునేందుకు మంత్రు లు తాడేపల్లి కార్యాలయం వైపు చూసేవారంటారు. అందుకే కొందరు మంత్రులుగా ఉన్నప్పటికీ స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోలేకపోయారు. సంస్కరణలను కూడా తమ శాఖల్లో తేలేకపోయారన్న విమర్శలు వినిపించాయి.. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని చెబుతున్నారు. ప్రజో పయోగమైన ఏ నిర్ణయమైనా అధికారులతో చర్చించి తీసుకోవా లని కొద్ది రోజులు క్రితం జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆయన మంత్రు లకు స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే అధికారులు చెప్పిన ప్రతి మాటకు తలా డించకుండా అందులో లోతుపాతులను పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకో వాలని చెప్పినట్లు తెలిసింది. ప్రజా ప్రయోజనాలు దెబ్బతినకుండా, రాష్ట్ర ఖజానాపై భారం పడకుండా ప్రజల సంక్షేమ కోసం తీసుకునే ఏ నిర్ణయాలనైనా తాను స్వాగతిస్తానని, అన్నీ తన దృష్టికి తీసుకురావాల్సిన అవసరం లేదని కూడా ఆయన మంత్రివర్గ సమావేశంలో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. గతంలో చంద్రబాబు అంతా తానే అయి చూసేవారు. కానీ ఈసారి మాత్రం తన ఆలోచనను మార్చుకున్నారని మంత్రులే వ్యాఖ్యానిస్తున్నారు. పరిపాలన సజావుగా సాగాలన్నా అందరి భాగస్వామ్యం ఉండాలని, అందరి ఆలోచనలతోనే ముందుకు వెళ్లగలిగితేనే మనం గోల్ రీచ్ అవుతామని కూడా ఆయన వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. మీడియాకు ఒక విధానమైన ప్రకటన చేసే ముందు కూడా అనుభవజ్ఞులైన అధికారులతో చర్చించి చేయాలని, అలాకాకుండా ప్రకటన చేసి వెనక్కు వెళితే నవ్వుల పాలు అవుతామని కొత్తగా ఎన్నికైన మంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈసారి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అంతా తానే అయి వ్యవహరించకుండా మంత్రులకు కూడా పూర్తి భాగస్వామ్యం కల్పించాలని చంద్రబాబు ఈనిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇటు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ దృష్టికి కూడా అన్ని శాఖల ప్రధాన సమస్యలను తీసుకెళ్లవచ్చని కూడా ఆయన సమావేశంలో చెప్పినట్లు తెలిసింది. మొత్తం మీద రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తుందంటున్నారు.

## నేటి నుంచి పిఠాపురంలో పవన్ టూర్



**విజయవాడ, జూన్ 30, (ప్రజాస్వరం):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జులై 1 నుంచి 3 రోజులు కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. తొలిరోజు గొల్లప్రోలులో పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారు. అనంతరం జులై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలిస్తారు. సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ప్రసంగిస్తారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని పవన్ కల్యాణ్ శనివారం సందర్శించారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరిన ఆయనకు మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో కాన్వాయ్ ఆపిన పవన్.. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు భారీ గజమాలతో ఆయన్ను సత్కరించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పవన్‌కు ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు, అభిమానులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జన సందోహంగా మారింది.

# కేసీసీతో రూ 3 లక్షల రుణం

**హైదరాబాద్, జూన్ 30, (ప్రజాస్వరం) :** వ్యవసాయాభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వం రైతులకు చాలా సౌకర్యాలు కల్పిస్తోంది. వ్యవసాయం చేసే సమయంలో రైతులు ఎదుర్కొనే కీలక ఇబ్బంది.. పెట్టుబడికి అవసరమైన డబ్బు. సకాలంలో డబ్బు సర్దుబాటు కాక, ఆర్థిక సమస్యల వల్ల రైతులు కాడిని వదిలేస్తున్నారు. దీనికి పరిష్కారంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. దీని ద్వారా, రైతులు చాలా తక్కువ వడ్డీకి స్వల్పకాలిక రుణం పొందొచ్చు.వ్యవసాయ కార్యకలాపాల్లో ఆర్థిక సాయం అందించేందుకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద వ్యవసాయదార్లకు 4 శాతం వడ్డీ రేటుతో (పావలా వడ్డీ రుణం) రూ. 3 లక్షల వరకు బ్యాంక్ లోన్ లభిస్తుంది. రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకునే అప్పులతో పోలిస్తే ఈ రుణం చాలా చౌక. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద రైతులు సులభంగా రుణాలు పొందుతారు. కర్షకులను వడ్డీ వ్యాపారుల బారి నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.KCC ఉన్న రైతులకు రుణంతో పాటు మరికొన్ని సౌకర్యాలు కూడా లభిస్తాయి. KCC హోల్డర్‌కు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఉన్న రైతు మరణిస్తే, బీమా కంపెనీ నుంచి అతని కుటుంబానికి రూ. 50,000 వరకు ఆర్థిక సాయం అందుతుంది. ఒకవేళ ఆ రైతు శాశ్వత అంగవైకల్యానికి గురైనా రూ. 50,000 వరకు సాయం లభిస్తుంది. ఇతర నష్టాలకు రూ. 25,000 వరకు బీమా రక్షణ ఉంటుంది. కిసాన్ క్రెడిట్ కార్డుతో పాటు రైతులకు పొదుపు ఖాతా, స్మార్ట్ కార్డ్, డెబిట్ కార్డ్ అందిస్తారు. ఆ ఖాతాలో చేసే పొదుపుపైవడ్డీ వస్తుంది. తీసుకున్న లోన్‌ను తిరిగి చెల్లించే విషయంలోనూ KCC కార్డ్ హోల్డర్‌కు కొన్ని సౌలభ్యాలు ఉంటాయి. రుణం తిరిగి చెల్లించడానికి రైతుకు 3 సంవత్సరాల వరకు సమయం లభిస్తుంది.

**కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి ఇస్తారు?**

- వ్యవసాయ భూమి యజమానులు (ఆ భూమిని వీళ్లు సాగు చేస్తుండాలి)
- కౌలు రైతులు
- మత్స్యకారులు, ఆక్వా రైతులు
- రైతు సంఘాల గ్రూప్‌లోని వ్యక్తులు (వ్యవసాయం చేస్తున్న వ్యక్తులై ఉండాలి)
- గొర్రెలు, కుందేళ్లు, మేకలు, పందులు, పక్షులు, కోళ్ల పెంపకం రైతులు
- పశు పోషణ వంటి వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో ఉన్న రైతులు లేదా పాడి రైతులు
- రైతు వయస్సు కనీసం 18 సంవత్సరాలు ఉండాలి, 75 సంవత్సరాలకు మించకూడదు.

**అవసరమైన పత్రాలు..**

- దరఖాస్తు ఫారం
- ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వ్యక్తిగత గుర్తింపు డాక్యుమెంట్. ఇవి దరఖాస్తుదారు ప్రస్తుత చిరునామాతో ఉండాలి
- భూమి పత్రాలు
- దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో
- బ్యాంక్ కోరిన సెక్యూరిటీ పత్రాలు

**ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి**

- పథకం ప్రయోజనాలను పొందేందుకు, రైతులు కోరుకున్న బ్యాంక్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి.
- హోమ్‌పేజీలో కనిపించే ఆప్షన్స్ నుంచి కిసాన్ క్రెడిట్ కార్డ్ ఆప్షన్ ఎంచుకోండి.
- అప్లై బటన్ మీద క్లిక్ చేయండి.
- ఇప్పుడు, స్క్రీన్ మీదకు ఒక దరఖాస్తు ఫారం వస్తుంది.
- అక్కడ అడిగిన వివరాలన్నీ నింపి, సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయండి.
- మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ ధృవీకరించుకుంటుంది.

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు కోసం... మీరు కోరుకున్న బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి KCC అప్లికేషన్ ఫారం నింపండి. ఆ ఫారానికి, అవసరమైన రుజువు పత్రాలు జత చేసి బ్యాంక్‌లో సమర్పించండి.

## ఏపీ సీఐడీ చీఫ్‌గా రవిశంకర్

**విజయవాడ, జూన్ 30, (ప్రజాస్వరం) :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉన్నతాధికారుల బదిలీలను బాగా చేపడుతోంది. తాజాగా మరోసారి ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ముగ్గురు అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. కీలకమైన సీఐడీ చీఫ్‌గా విశాఖ పట్నం పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌ను నియమించింది. ఇప్పుడు సీఐడీ ఇన్‌చార్జ్ చీఫ్‌గా ఉన్న హరీష్ కుమార్‌ను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా కొనసాగించనున్నారు. ప్రస్తుతం ఏపీ ఎస్పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్ సింగ్‌ను ఏసీబీ డీజీగా నియమించింది. విశాఖ సీపీగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా, అలాగే.. శాంతిభద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చిని విశాఖ సీపీ గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే చంద్రబాబు పాలనాపరమైన ప్రక్షాళన మీద ఫోకస్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులతో వరుస సమీక్షలు చేస్తున్నారు. ఇప్పటికే దఫదఫాలుగా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ వస్తున్నారు. తాజాగా సీనియర్ ఐపీఎస్ లను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సర్పంచ్ ల మొర వినేదెవరు..?

- కరీంనగర్ జిల్లాలో పేరుకు పోయిన పంచాయతీ బిల్లులు
- పదవీకాలం ముగిసి ఆరు నెలలైనా మంజూరు కాని నిధులు
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించాలని విజ్ఞప్తి


**కరీంనగర్, జూన్ 30, (ప్రజాస్వరం):** కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతీల్లో బిల్లులు పేరుకుపోయాయి. పెండింగ్ బిల్లుల కారణంగా.. మాజీ సర్పంచ్ లు ఆందోళన చెందుతున్నారు. సరిగా బిల్లులు రాకపోవడంతో.. అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికే పలువురు మాజీ సర్పంచ్ లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా.. సర్పంచ్ ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు గడుస్తోంది. దీంతో పెండింగ్ బిల్లులు మంజూరు కాక చాలా ఇబ్బందులు పడుతున్నారు లోకల్ నాయకులు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి.

స్థానికంగా నిధులు లేనప్పటికీ.. గతంలో సర్పంచ్ లు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాటికి సంబంధించిన నిధులు సక్రమంగా సమయానికి రావడం లేదు. దీంతో కనీసం సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఒకవేళ నిధులు విడుదలైనప్పటికీ.. విద్యుత్ బిల్లుల కోసం వినియోగిస్తున్నారు. గతంలో అప్పుల బాధ భరించలేక.. సర్పంచ్ లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అంతేకాదు.. పదవి నుంచి తప్పుకున్న వారు కూడా ఉన్నారు. పదవీకాలం జనవరి 31తో ముగిసింది. కానీ ఇప్పటికీ వారు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు మంజూరుకాలేదు. తాము అప్పులు తెచ్చి అభివృద్ధి చేశామని.. నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. మేడిపల్లి మండలం గోవిందారం మాజీ సర్పంచ్ మధుకర్.. సుమారుగా రూ.18 లక్షల వరకు ఖర్చు పెట్టానని చెబుతున్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం వెచ్చించామని తమ గోడు వెళ్లగక్కుతున్నారు. కానీ నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చుట్టు తిరిగినా లాభం లేకుండా పోయిందని కొందరు చెబుతున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు. అదేవిధంగా హుజురాబాద్ మండలం రంగాపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి సుమారు రూ. 60 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేశామని చెబుతున్నారు. అక్కడ కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ముందుగా నిధులు ఇవ్వనప్పటికీ తమ సొంత డబ్బులతో చాలా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పుల పాలవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. 6 నెలల క్రితం ఏర్పాటైన కొత్త ప్రభుత్వం వెంటనే స్పందించి.. తాము పెట్టుబడి పెట్టిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుంది. అయినా నిధులు మంజూరు కావడం లేదని చెబుతున్నారు. పైగా వర్షాకాలం మొదలై జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని.. కనీసం వాటికోసమైనా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని వాపోతున్నారు.

# స్వర్ణగిరికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

### జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్డు నుంచి రవాణా సౌకర్యం

**హైదరాబాద్, జూన్ 30, (ప్రజాస్వరం) :** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటీవలే ప్రారంభమైన స్వర్ణగిరి ఆలయానికి గత కొన్ని రోజులుగా భక్తులు పోటెత్తుతున్నారు. యాదగిరిగుట్ట ఆలయానికి వెళ్లే భక్తులంతా ఈ ఆలయాన్ని పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్నారు.ఇక వీకెండ్,సెలవు దినాల్లో అయితే విపరీతంగా రద్దీ ఉంటుంది. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ ఆలయానికి దర్శనానికి వస్తూ ఉండగా.....హైదరాబాద్ నగరం నుంచి ఎక్కువగా భక్తులు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే భక్తులకు తెలంగాణ ఆర్టీసీ సంస్థ గుడ్ న్యూస్ తెలిపింది. హైదరాబాద్ నుంచి స్వర్ణగిరి అలాయనికి ప్రత్యేక బస్సులు నడపాలని సంస్థ నిర్ణయం తీసుకుంది. అయితే మూడు రోజుల నుంచి ఈ ప్రత్యేక సర్వీస్ బస్సులు భక్తులకు అందుబాటులో వచ్చాయి. అని గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.జేబీఎస్ బస్ స్టేషన్ నుంచి రెండు ఈ – మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసి బస్సులను ఆలయానికి నడపనునట్టు అధికారులు తెలిపారు. ఈ బస్సులు ప్రతీ రోజూ ఉదయం 7,8 గంటలకు జేబీఎస్ బస్ స్టేషన్ నుంచి బయల్దేరి స్వర్ణగిరి ఆలయానికి చేరుకుంటాయి. ఇక మధ్యాహ్నం 2:50,3:50 గంటలకు తిరిగి ఆలయం నుంచి హైదరాబాద్ బయలుదేరుతాయి. ఇక ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి



ఆ ఆలయానికి ప్రతిరోజూ ఉదయం 7:30,8:30,10:30, 11:35 గంటలకు అలాగే మధ్యాహ్నం 3:20 గంటలకు, సాయంత్రం 4:20,6:25,7:25 గంటలకు భక్తులకు అందుబాటులో ఉండనున్నాయి. స్వర్ణగిరి ఆలయం నుంచి జేబీయస్ బస్ స్టేషన్ కు మధ్యాహ్నం 12:10,1:10 గంటలకు అలాగే రాత్రి 8,9 గంటలకు బస్సులు అందుబాటులో ఉండనున్నాయి.

ఆలయం నుంచి తిరిగి ఉప్పల్ క్రాస్ రోడ్స్ సాయంత్రం 4:45,5:45 గంటలకు అందుబాటులో ఉండనున్నాయి. ఇక టికెట్ ధరల విషయానికి వస్తే జేబీఎస్ నుంచి వెళ్లే బస్సులో ఒక్కొకరికి టికెట్ ధర రూ.100, ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్లే బస్సులో రూ.80 గా అధికారులు నిర్ణయించారు.

# ఆ ఐదు హస్తకళలకు గడ్డు రోజులు

**వరంగల్, జూన్ 30 (ప్రజాస్వరం) :**



30 ఏళ్ల పాటు విశేష ఆదరణ పొందిన యూరప్ సాంప్రదాయ హస్తకళలు కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురవుతున్నాయి. యూరప్ హస్తకళల గురించి ఇక్కడెందుకు ప్రస్తావన అని అనుకుంటున్నారా? అవి నిరాదరణకు గురవుతోంది మన తెలంగాణలోనే. అవును ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ కేంద్రంలో యూరప్ హస్తకళలు గతంలో విశేష ప్రాచుర్యం పొంది వేలమంది జీవనోపాధి కల్పించాయి. కొన్నేళ్ల క్రితం వేల సంఖ్యలో ఇక్కడ కళాకారులకు ఆర్డర్లు ఉండేవి. వారికి అసలు ఖాళీనే ఉండేది కాదు. కానీ ప్రస్తుతం కనీసం వందల సంఖ్యలో ఆర్డర్లున్నా తమ జీవితం వెళ్లిపోతుందని ఆశపడే ధైన్యానికి ఇక్కడి కళాకారులొచ్చారు. రావి ఆకులపై అందమైన పెయింటింగ్స్, తెల్లటి వస్త్రంపై అందమైన కళాకృతులు, చీరలపై మైమరిపించే డిజైన్లు.. ఇవన్నీ యూరోపియన్ హస్తకళలు. ఫాదర్ కొలంబో ఈ యూరోపియన్ హస్తకళలను ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి పరిచయం చేశారు. ఇక్కడి వారికి నేర్పించి ఈ హస్తకళలకు ఊపిరిపోశారు. 1970 దశకంలో ఫాదర్ కొలంబో స్టేషన్ ఘన్ పూర్ వచ్చి స్థిరపడ్డారు. తనకు తెలిసిన కళను ఇక్కడి వారికి పంచి.. చాలా మంది మహిళలకు, పురుషులకు హస్త కళల్లో నిష్ణాతులను చేసి ఉపాధి అవకాశాలు కల్పించారు. స్టేషన్ ఘన్పూర్ కేంద్రంగా వేలమంది ఈ హస్తకళల్లో ఉపాధి పొందేవారు. అలాంటి హస్తకళలు ఇప్పుడు ఆశించిన మేర ఆదరణకు నోచుకోవడం లేదు.ఫాదర్ కొలంబో యూరోపియన్ దేశాలకు చెందిన నాలుగు కళలు, కేరళకు చెందిన ఒక హస్తకళలను స్టేషన్ ఘన్పూర్ ప్రజలకు పరిచయం చేశారు. రావి ఆకులపై పెయింటింగ్స్, బాబిన్ లేస్, టాటింగ్ లేస్, క్రాస్ స్టిచింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ కళలను నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 4 వేల మంది ఈ హస్తకళలతో ఉపాధి పొందేవారు. ఫాదర్ కొలంబో యూరప్ దేశాల నుంచి ఆర్డర్స్ తీసుకురావడంతోపాటు వీరి చేతిలో రూపుదిద్దుకున్న హస్తకళలను స్పెయిన్, ఇటలీ, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, లండన్ ఇలా తొమ్మిది దేశాలకు ఎగుమతి చేసేవారు. ఇలా సుమారు 30 సంవత్సరాలకు పైగా ఇక్కడి ఈ హస్తకళలకు విశేష ప్రాచుర్యం ఉండేది. 2009 లో ఫాదర్ కొలంబో మృతి చెందడంతో ఈ హస్తకళల విక్రయాలకు ఆదరణ కరువైంది. యూరప్ సాంప్రదాయ హస్త కళలు కావడంతో అక్కడ తయారు చేసేవారు లేక ఇక్కడ రూపుదిద్దుకున్న కళాకృతులకు గతంలో అక్కడ విశేష ఆదరణ ఉండేది. అలాంటిది ఫాదర్ మరణం తర్వాత విదేశాలకు ఎగుమతి చేసేవారు లేక హస్తకళలకు ఆదరణ తగ్గిపోయింది. "గతంలో స్టేషన్ ఘన్పూర్ కేంద్రంగా ఒక పరిశ్రమే కొనసాగేది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అనేకమంది కళాకారులు ఇక్కడికి వచ్చి తయారు చేసేవారు. ఇప్పుడు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చాలా మంది కళాకారులు ఈ వృత్తిని వదిలేసి ఇతర ఉపాధి రంగాల్లో కొనసాగుతున్నారు" అని రావి ఆకు కళాకారుడు ప్రసాద్ చెప్పారు.యూరోపియన్ హస్త కళల్లో ప్రధానంగా ఆకట్టుకునేది రావి ఆకులపై పెయింటింగ్. రావి ఆకులను సేకరించి వాటిని నెలరోజుల పాటు నీటిలో నానబెట్టిన తర్వాత ఆకు పూర్తిగా కుళ్ళిపోయి జాలిలా మారుతుంది. ఆ ఆకులపై 25 రకాల అందమైన పెయింటింగ్స్ ను వేస్తారు. రావి ఆకులపైన వేసిన పెయింటింగ్స్ 50 రూపాయల నుంచి 3 వేల వరకు అందుబాటులో ఉన్నాయి. ఇక బాబిన్ లెస్, టాటింగ్ లేస్ క్రాస్ స్టిచ్చింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ లు 15 వందల రూపాయల నుండి 10 వేల రూపాయల వరకు పలుకుతాయి. ఈ ఐదు హస్తకళలకు ప్రస్తుతం ఆదరణ లేక. ఎలాంటి ఆర్డర్స్ లేక వీటిని నమ్ముకొని ఏళ్లుగా ఉపాధి పొందిన కళాకారులు రోడ్డున పడ్డారు. రావిఆకులపై పెయింటింగ్స్ కు గోల్కొండ హస్తకళల సొసైటీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. మిగతా హస్తకళలకు కూడా తెలంగాణ హ్యాండ్ క్రాఫ్ట్ ద్వారా ఆర్డర్స్ తీసుకువచ్చే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేయాలని యూరోపియన్ హస్తకళల కళాకారులు కోరుతున్నారు.

# 26 జిల్లాలు...42 ఎకరాలు...

**వైసీపీ ప్యాలెస్ ల బాగోతం**

**భూముల విలువ 688 కోట్లు**

**విశాఖపట్టణం, జూన్ 30 (ప్రజాస్వరం) :**

రాష్ట్రంలో అక్రమ భవనాలు ఉండడానికి వీల్లేదు.. అలాంటి వాటిని మా ప్రభుత్వం ఉపేక్షించదు. ప్రజా వేదిక కూడా అలాంటిదే కాబట్టి కూల్చేసామని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు జగన్ గొప్పగా చెప్పుకున్నారు. అయితే తన పాలనలో ఆయన చేసినవన్నీ ఆక్రమణలే అని బట్టబయలవుతున్నాయి.. ప్యాలెస్‌లలోనే బతకాలని డిసైడ్ అయినట్లు ఆయన పార్టీ ఆఫీసుల్ని కూడా కోటల్లా నిర్మించుకున్నారు. విశాఖలో నివాసానికి రుషికొండ ప్యాలెస్‌ను నిర్మించుకుంటే.. ఆయన పార్టీ కూడా అనుమతులు లేకుండా ప్రతి జిల్లాల్లో పార్టీ ఆఫీసు పేరుతో ప్యాలెస్‌లు కట్టేసుకుంది. ఇప్పుడా భాగోతాలు బయటపడుతూ.. ఆ కట్టడాల సోయగాలు అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాయి.బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, ఇడుపులపాయ.. ఇలా ఊరూరా రాజప్రాసాదాల్ని తలదన్నే సొం ప్యాలెస్‌లు.. ఎక్కడ చూసినా భూములు.. వేల కోట్ల ప్రాజెక్టులు, కంపెనీలు, ఆస్తులు.. ఇదీ మాజీ ముఖ్యమంత్రి ఎదురింటిసందింటి జగన్మోహన్‌రెడ్డి రాజవైభోగం.. తాను పేదలకు ప్రతినిధినని పదేపదే ఊదరకొట్టే మాజీ సీఎం జగన్ ఒక్కరి పేరు మీదే 529.87 కోట్ల రూపాయల ఆస్తులున్నట్లు తాజా ఎన్నికల అఫిడవిట్లో చూపించారు .. ఇక అఫిషయల్‌గా ఆయన చూపించిన లెక్కల ప్రకారం ఆ ఫ్యామిలీ ఆస్తులు 757.65 కోట్లు.జగన్‌పై అక్రమ ఆస్తుల కేసులు చాలానే ఉన్నాయి. 11 సీబీఐ కేసులు, 9 ఈడీ కేసులు విచారణలో ఉన్నాయి. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు తెర వెనుక పెత్తనం చేసి లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఈడీ ఆయనతో పాటు భారతికి సంబంధించిన 40 వేల రూపాయల ఆస్తులను అటాచ్ చేయడమే ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. జగన్ మోహన్ రెడ్డికి అదేం ఫాంటసీనో కానీ ఆయన ఎక్కడ ఉండాలంటే అక్కడ ఓ ప్యాలెస్ ఉండాలనుకుంటారు. ఊరికో బిల్డింగ్ కట్టుకుంటారు.ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి సొంత ప్రాంతం పులివెందులలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో ఉన్న సమయంలో ప్యాలెస్ లాంటి భవనం కట్టుకున్నారు. కడపలో మరో ప్యాలెస్ ఉంది. ఇక ఇడుపులపాయలో కూడా ప్యాలస్ లాంటి భవనం ఉంది. జగన్ హైదరాబాద్ నివాసం లోటస్ పాండ్ గురించి చెప్పనవసరం లేదు%ూ% అంతే కాదు జగన్ బెంగళూరు ప్యాలెస్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.. సుమారు 23 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ప్యాలెస్ లో హెలిపాడ్, ఇండోర్ థియేటర్స్ వంటి ఎన్నో అధునాతన హంగులు ఉన్నాయంటారు. ఇప్పుడు జగన్ నివాసం ఉన్న తాడేపల్లి ప్యాలెస్ గా పిలవబడే భవనం కూడా కోటే.జగన్ సీఎం అయ్యాక విశాఖ రుషికొండను తొలిచేసి ప్రపంచం అబ్బురపోయేలా రాజప్రసాదాన్ని ప్రజల సొమ్ముతో నిర్మింపచేసుకున్నారు. పాపం ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వానికి ఆ ప్యాలెస్‌ను ఎలా వినియోగించుకోవాలో కూడా అర్థం కావడం లేదు. అయినా వైసీపీ అధ్యక్షుడు జగన్ ధనదాహం తీరలేదు. సొంతానికే కాదు.. పార్టీ జిల్లా కార్యాలయాలకూ మైసూరు రాజమహల్‌ని తలదన్నేలా భవనాల్ని కట్టించుకోవడం విభ్రాంతికి గురిచేస్తుంది. 30 ఏళ్లు తానే అధికారంలో ఉంటానన్న భ్రమలో500 కోట్లకు పైగా ప్రజాధనాన్ని వెచ్చించి విశాఖలోని రుషికొండపై అత్యంత విలాసవంతమైన భవనాల్ని కట్టుకున్న ప్యాలెస్‌లపై జగన్‌కు మోజు తగ్గలేదు.పార్టీ కార్యాలయాల పేరుతో ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ భూములను అధికారికంగా కబ్జా చేశారు. 33 ఏళ్ల లీజు ముసుగులో కోట్ల విలువైన ప్రభుత్వ భూములకు టెండర్ పెట్టారు. చేతిలో అధికారం ఉందని చెలరేగిపోయారు. అత్యంత విలువైన భూముల్ని చెరబట్టారు. నగరాలు, పట్టణాల నడిబొడ్డున, జాతీయ రహదారులకు పక్కన అత్యంత ఖరీదైన భూముల్ని తన స్వాధీనం చేసుకున్నారు. గతంలో వివిధ విభాగాలు, సంస్థలకు కేటాయించిన భూముల్నీ బలవంతంగా లాక్కున్నారు.ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తిన జిల్లా కలెక్టర్లు, అధికారగణం పైనుంచి ఉత్తర్వులు రావడమే తడవు జీ హుజూర్ అంటూ.. భూముల కేటాయింపు పూర్తిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో కోట్ల విలువైన భూముల్ని ఏడాదికి ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున లీజుకు కట్టబెట్టేశారు. ప్రజావేదిక కూల్చి వేసినప్పుడు అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేసినవాళ్లు ఎంత పెద్దవాళ్లయినా కూల్చేస్తామన్న జగన్ ఊరూరా అనుమతి లేకుండానే పార్టీ కార్యాలయ భవనాలు కట్టేసుకున్నారు.ఎన్నికల బాండ్ల రూపంలో పార్టీకి వచ్చిన రూ.వందల కోట్లే వెచ్చించారో, మరే రూపంలో వచ్చిన డబ్బు ఖర్చు చేస్తున్నారో గానీ.. ఏ భవనం చూసినా కళ్లు తిరిగిపోయేలా డిజైన్ చేశారు. వైసీపీ జిల్లా కార్యాలయాల నిర్మాణాలు కొన్నిచోట్ల ఇప్పటికే దాదాపుగా పూర్తయ్యాయి. మిగతాచోట్ల వివిధ దశల్లో ఉన్నాయి. విశాఖ, ఒంగోలులో కార్యాలయాల్ని ఇప్పటికే ప్రారంభించారు.గుంటూరు జిల్లా తాడేపల్లిలో జలవనరుల శాఖకు చెందిన స్థలంలో అనుమతుల్లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న వైసీపీ కార్యాలయ భవనాన్ని ప్రభుత్వం కూల్చి వేసింది. ఆ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ నిర్మించుకుంటున్న కార్యాలయాలు వెలుగుచూశాయి. ప్రతి జిల్లా కేంద్రంలో ఎకరం నుంచి 2 ఎకరాల చొప్పున భూములు కేటాయించారు. 26 జిల్లాల్లో కలిపి 42.24 ఎకరాలు కేటాయించగా.. ఆ భూముల విలువ 688 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఆ అనుమతులు లేని కార్యాలయన్నిటినీ వైసీపీ రాజ్యసభ సభ్యుడుఆళ్ల అయోధ్యరామిరెడ్డికి చెందిన రాంకీ ఇన్‌ఫ్రా సంస్థే నిర్మిస్తుండటం గమనార్హం%ూ% ఇప్పుడా భాగోతాలన్నీ బయటపడుతూ%ూ% ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తుంది. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. అయిదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన జగన్.. తన రాజసాన్ని అలా కొనసాగించేశారు మరి.

# కస్టడీలో మేకప్... ఎస్సైకి నోటీసులు

**బెంగళూరు, జూన్ 30 (ప్రజాస్వరం) :**

ఒక తప్పు మన వల్ల జరిగినప్పుడు.. ఎంతో కొంత ప్రాయశ్చిత్తం ఉండాలి.. అపరాధ భావం కనిపించాలి. అది ఒక మనిషి సహజ లక్షణం కూడా. కానీ ఈమె వాటికి అతీతురాలు. తన వల్ల తప్పు జరిగినప్పటికీ ఏమాత్రం ప్రాయశ్చిత్తం లేదు. కనీసం అపరాధ భావం కూడా ఆమె ముఖంలో కనిపించడం లేదు. అగ్నిసాక్షిగా తాళి కట్టిన భర్తను పక్కన పెట్టింది. ఒక సినీ హీరోను తన వలలో వేసుకుంది. చివరికి అతడిని తన భార్యకు దూరం చేసింది. అంతేకాదు నిండు గర్భిణిగా ఉన్న ఓ మహిళ భర్తను చంపించింది. ఇన్ని చేసినప్పటికీ ఆమెలో కొంచెం కూడా తప్పు చేశాననే భావన లేదు. అపరాధ భావం అంతకన్నా లేదు.. పైగా కస్టడీలో మేకప్ వేసుకుంది. లిప్స్టిక్ పూసుకుంది.. ఆ మహానటి చేసిన ఘనకార్యానికి మహిళా ఎస్సై నోటీసులు అందుకోవాల్సి వచ్చింది.కర్ణాటకలో రేణుకాస్వామి హత్య కేసు సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. రేణుకా స్వామిని హత్య చేయించింది కన్నడ నటుడు దర్శన్ అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కర్ణాటక పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి.. దర్శన్, అతని ప్రియురాలు పవిత్ర గౌడ, రాఘవేంద్ర, ఇంకా 8 మంది నిందితులను అరెస్టు చేసింది. రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించింది. అయితే ఈ కేసులో రోజుకో తీరుగా సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.. పవిత్ర గౌడ రాకతోనే దర్శన్ వ్యక్తిగత జీవితం నాశనమైందని, అతడి భార్య, కొడుకు ఇబ్బంది పడుతున్నారని రేణుకా స్వామి(దర్శన్ వీరాభిమాని) సోషల్ మీడియాలో ఆరోపించేవాడు.. పైగా పవిత్ర గౌడ ను ఇన్ స్టా గ్రామ్ లో బెదిరించేవాడు. అయినప్పటికీ పవిత్ర గౌడ దర్శన్ ను వదిలి పెట్టకపోవడంతో.. ఆమెకు అశ్లీల సందేశాలు, చిత్రాలు పంపించినట్టు తెలుస్తోంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న పవిత్ర గౌడ.. ఈ విషయాన్ని దర్శన్ తో చెప్పింది. దీంతో దర్శన్ రేణుకా స్వామిని పిలిపించి.. కొంతమంది వ్యక్తులతో కలిసి హత్య చేయించాడని ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయం బయటపడటంతో పోలీసులు దర్శన్, పవిత్ర గౌడ, ఇంకా కొంతమందిని అరెస్టు చేసి.. రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. అయితే ఈ కేసు కు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు పవిత్ర గౌడను బెంగళూరులోని ఆమె ఇంటికి తీసుకెళ్లారు. పోలీసులు పలు రకాల ఆధారాలను రాబట్టేందుకు ఆమె ఇంటిని పరిశీలించారు. ఈలోగా కొంత గ్యాప్ లభించడంతో.. ఆమె మేకప్ వేసుకుంది.. లిప్ స్టిక్ పూసుకుంది. పైగా ఆమె నవ్వుతూ బయటికి వచ్చింది. దీంతో ఉన్నతాధికారులకు ఒళ్ళు మండింది. ఆమె మేకప్ వేసుకునేందుకు అనుమతించిన మహిళా ఎస్ఐకి కర్ణాటక పోలీసులు నోటీసులు జారీ చేశారు.. కస్టడీలో మేకప్ వేసుకోవడానికి వారు తీవ్రంగా పరిగణించారు.. అయితే ఈ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దర్శన్ ను తప్పించేందుకు కర్ణాటక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందం నిష్పక్షపాతంగా విచారణ జరిపించి.. నిందితులకు శిక్ష పడేలా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రేటర్‌కు లేడీ సింగం

**హైదరాబాద్, జూన్ 30 (ప్రజాస్వరం) :**



తెలంగాణ ప్రభుత్వం వారం వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. గత వారం 18 జిల్లాల కలెక్టర్లను మార్చిన ప్రభుత్వం తాజాగా 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్(జీహెచ్ఎంసీ) కమిషనర్‌గా అమ్రపాలిని నియమించింది. ప్రస్తుత కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ట్రాన్స్‌కో కమిషనర్‌గా బదిలీ చేసింది. తెలంగాణ సర్కార్ తాజాగా తీసుకన్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పుడు సీనియర్ అధికారుల కన్నా ఎక్కువ పవర్ ఫుల్‌గా ఉన్న ఆఫీసర్ కాట అమ్రపాలి. తాజా బదిలీల్లో ఆమెను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా కూడా నియమించారు. ఇప్పటికే ఆమె జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, %ఎ+జూ% మేనేజింగ్ డైరెక్టర్ , హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్ గా కూడా ఉన్నారు. ఆయా పోస్టుల్లో కొత్తగా ఎవరికీ బాధ్యతలు ఇవ్వకపోవడంతో కీలక బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారని అనుకోవచ్చు.కాట అమ్రపాలి 2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. చెన్నై ఐఐటీ నుంచి బీటెక్, బెంగళూరు ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. అనంతరం 2010 యూపీఎస్‌లో ఆలిండియా 39వ ర్యాంక్ సాధించి ఐఏఎస్ అయ్యారు. ఈ కారణంగా సొంత రాష్ట్ర క్యాడర్‌నే కేటాయించారు. అయితే ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఆమెను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారు. 2013లో వికారాబాద్ సబ్-కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వంలో కొన్నాళ్లు వరంగల్ కలెక్టర్ గా వ్యవహరించారు. 2018 ఎన్నికల సమయంలో అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా పనిచేసిన ఆమ్రపాలి, కేంద్ర ప్రభుత్వంలోకి డిప్యూటేషన్ వెళ్లారు. తర్వాత కేంద్ర సర్వీసులకు వెళ్లారుఅమ్రపాలి ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్నారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రొనాల్డ్ రాస్ సెలవుపై వెళ్లగా అమ్రపాలిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆ సమయంలో విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ప్రభుత్వ ప్రజల ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో ఆమెను పూర్తి కమిషనర్‌గా నియమిస్తే సమర్థవంతగా పనిచేస్తారని భావించి ఈ నియామకం చేసినట్లు తెలుస్తోంది.అమ్రపాలి సొంత గ్రామం ఒంగోలు నగర చివరన ఉన్న ఎన్.అగ్రహారం. కాటా వెంకటరెడ్డి%-%పద్మావతి దంపతుల మొదటి సంతానం. విశాఖలో ఉన్నత చదువులు చదివారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో 2010 ఏఐఎస్ బ్యాచ్‌కు చెందిన అమ్రపాలి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకే కేటాయించారు. రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్‌గా పని చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేంద్ర సర్వీస్‌లకు వెళ్లారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి రాష్ట్రానికి వచ్చారు.అమ్రపాలి తన పనితీరుతో లేడీ సింగంగా గుర్తింపు తెచ్చుకున్నారు. విధు నిర్వహణలో చాలా కఠినంగా వ్యవహరిస్తారు. ఎక్కడా రాజీ పడే ప్రసక్తే ఉండదు. అవతలి వాళ్లు ఎలాంటి వారైనా, ఆమె చట్ట ప్రకారం పనిచేసుకుపోతారు. ఎవ్వరినీ కేర్ చెయ్యరు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఆమెకు కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. గతేడాది హెచ్ఎండీఏ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 7,200 చదరపు కిలోమీటర్లు, ఏడు జిల్లాల పరిధిలో ఉన్న హెచ్ఎండీఏపై తన మార్కు వేశారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ప్రమోషన్ లభించింది..జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నియమితులైన అమ్రపాలి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. సిటీ వేగంగా విస్తరిస్తోంది. జనాభా సంఖ్య పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్యలు చాలా ఉన్నాయి. కుక్కల పెదద పెరిగింది. వర్షాకాలంలో వరదలు నగరాన్ని ముంచెత్తుతున్నాయి. మ్యాన్ హోళ్లు, డ్రెయినేజీలు ప్రమాదకరంగా మారతాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ సిటీని అంతర్జాతీయ స్థాయిలో మరింతగా అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత ఆమెపై ఉంటుంది.ఇక ఆమ్రపాలి భర్త సమీర్ శర్మ ఐపీఎస్ అధికారి. 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయనను 2018 ఫిబ్రవరి 18న పెళ్లి చేసుకున్నారు. సమీర్ శర్మది జమ్మూకశ్మీర్. ప్రస్తుతం ఆయన డామన్, డయ్యూలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ)గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**పమేలా సత్పతికి ...అదే ప్లేస్..**

నాలుగు రోజుల క్రితమే 18 జిల్లాల కలెక్టర్లను మార్చిన ప్రభుత్వం తాజాగా మరోమారు బదిలీలు చేసింది. ఈ క్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని ఇటీవల బదిలీ చేసిన ప్రభుత్వం ఆమె స్థానంలో సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతిని నియమించింది. అయితే తాజా బదిలీల్లో పమేలా సత్పతిని కొనసాగిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అనురాగ్ జయంతిని ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయ జోనల్ కమిషనర్‌గా నియమించారు.కరీంనగర కలెక్టర్ పమేలా సత్పతి బదిలీ నిలిచిపోవడం వెనుక ఏం జరిగిందన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పమేలా సత్పతిని కరీంనగర్ కలెక్టర్‌గా నియమించింది. ఆమె సారథ్యంలోనే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. మరోవైపు కలెక్టర్ పనితీరుపై కూడా ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేవు. ఈ నేపథ్యంలో ఆమెనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.పమేలా సత్పతి బదిలీపై కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఒత్తిడి చేశారని తెలుస్తోంది. కలెక్టర్ పనితీరు బాగున్నందున ఆమె బదిలీ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఇటీవల బదిలీ అయినా.. ఆమె విధుల నుంచి రిలీవ్ కాలేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజాగా బదిలీల్లో పమేలా సత్పతిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిసింది.కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. పైరవీలు అంటే అసలే పడదు. ఏదైనా పని మీద వచ్చేవారు ఎవరితోనైనా పైరవీ చేసుకొని వస్తే కలెక్టర్‌కు అసలు నచ్చదు. సమస్య పరిష్కారానికి డైరెక్టుగా వెళితే మాత్రం పరిష్కారానికి చొరవ చూపిస్తుంటారు. అధికారులు సైతం వనికి పోతుంటారు అర్హులైన వారు జెన్యూన్‌గా ఉంటే కచ్చితంగా సమస్య పరిష్కారానికి ముందుగా చర్యలు తీసుకుంటారు. అసలైన పేదలకు అన్యాయం జరగవద్దని నిత్యం సమావేశంలో చెబుతూనే ఉంటారు. అవినీతిని మాత్రం సహించరు. జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంతో ప్రధానంగా కృషి చేస్తున్నారు. ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు

# వికారాబాద్ జిల్లాలో.. కుండపోత వర్షం








**వికారాబాద్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లాలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైనాయి. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సగటున 30 నుంచి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవడం గమనార్హం. జిల్లాలోని కొన్ని చోట్ల 60 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం కూడా నమోదయింది. జిల్లాలోని పెద్దేముల్, బంటారాం, మర్పల్లి మండలాల్లో జిల్లాలోని మిగతా ప్రాంతాల కన్నా అధిక వర్షపాతం నమోదయింది. భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. జిల్లాలో సాగులో ఉన్న పత్తి, కంది, పెసర, మినుము వంటి పంటలకు కురిసిన భారీ వర్షం వల్ల మేలు కలిగినట్లు అయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో వర్షాధారంగా 170 నుంచి 180 రోజుల పంట కాలం ఉండే కంది, పత్తి వంటి పంటలు రైతులు అధిక విషయంలో సాగు చేస్తున్నారు. కొన్నిచోట్ల 20 నుంచి 30 రోజుల దశలో ఉన్నాయి. ఈ ప్రధాన పంటలే జిల్లాకు అధిక ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. వికారాబాద్ జిల్లాలోని తాండూరు వ్యవసాయం మార్కెట్కు కంది పంట వల్ల అత్యధిక ఆదాయం సమకూరుతోంది. అలాగే జిల్లాలో ఉన్న పదికి పైగా జీన్నింగ్ జిల్లాల్లో పండించే పత్తి పంట ప్రధాన ఆధారంగా ఉంది. జిల్లాలోని రైతులు దాదాపు లక్షన్నర ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షాల్లే కంది పత్తి పంటలకు మేలు కలిగించాలని రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ లు కూడా ప్రస్తుతం కురిసిన వర్షాలతో సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. వ్యాపార వర్గాలు జిల్లాలో కంది,పత్తి పంటలపై ప్రధానంగా ఆధారపడి ఉన్నారు. ఈ కంది,పత్తి పంటలకు తాండూరు వికారాబాద్ వ్యవసాయం మార్కెట్లోని అడితి వ్యాపారులు రైతులకు పంట పెట్టుబడి అప్పులు కూడా ఇస్తున్నారు. దీంతో ఈ వ్యాపారాలు కూడా వర్షాల పైనే భారం వేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో శనివారం కురిసిన వర్షంతో వ్యాపారులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాధారంగా సాగు అయ్యే పంటలకు ఒక పాన్ నియోజకవర్గంలోని అడుతి వ్యాపారులే రూ.100 కోట్లకు పైగా రుణాలు పంట పెట్టుబడులుగా రైతులకు చెల్లిస్తున్నారు. నవదు రూపంలో కొందరు వ్యాపారులు చెల్లిస్తే మరి కొందరు వంట సాగుకు అవసరమయ్యే డి ఏ పి, యూరియా వంటి ఎరువులతో పాటు క్రిమిసంహారక మందులను రైతులకు అరువుగా చెల్లిస్తున్నారు. ఒక తాండూర్ నియోజకవర్గంలోనే రైతులకు ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే రూ. 100 కోట్ల వరకు ఎరువులు క్రిమిసంహారక మందులకు పెట్టుబడులుగా చెల్లిస్తున్నడం గమనార్హం. ఈ ఖరీఫ్ లో వర్షాలు సక్రమంగా కురిస్తేనే వ్యాపారులకు కూడా వ్యాపారాలు సజావుగా సాగుతాయి. లేదంటే వ్యాపారులకు కూడా నష్టం తప్పదు.

## ఆర్డీవో కార్యాలయంలో నేడు డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం

**తాండూరు డివిజన్లోని అన్ని మండలాల పరిధిలో ప్రజావాణి**

**యం. శ్రీనివాసరావు, ఆర్డీవో తాండూర్ డివిజన్**



**వికారాబాద్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ శ్రీనివాసరావు తెలిపారు.అలాగే డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఇట్టి ప్రజావాణి కార్యక్రమాలు ఇకనుండి యధావిధిగా జరుగుతుందని తెలిపారు. తాండూరు డివిజన్లోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు. డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయంలో పాల్గొనాలని ఆదేశించారు. మండల స్థాయి అన్ని శాఖల అధికారులు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.. గైర్హాజరైన అధికారులపై తగు చర్యలు తీసుకోబడునని ఆర్డివో స్పష్టం చేశారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించుకోవాలని ఆర్డీఓ తెలిపారు..

## రామ్మోహన్ రెడ్డిని కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**వికారాబాద్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బీ ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా డిసిసి అధ్యక్షున్ని కలిశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శాలువాలు బొకేలతో సన్మానించుకున్నారు.

## పరిగి టీచర్స్ కాలనీలో విజృంభించిన దొంగలు

**ఐదు ఇళ్లలో చోరీకి పాల్పడిన దొంగలు**

**వికారాబాద్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో శనివారం అర్ధరాత్రి దొంగలు పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు చోరీకి పాల్పడడం గమనారం. ఒక టీచర్ ఇంటిలో లక్షన్నర నగదు తో పాటు 15 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనప్పుడు బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ పక్కనే ఉన్న మరికొన్ని ఇళ్లలో కూడా చోరీ జరిగినట్లు సమాచారం. ఈ చోరీ సంఘటనపై పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## సిఎస్ఐ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్ధనలు

**మెదక్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చి లో ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో కిటికిటలాడింది. ఈ సందర్భంగా వచ్చిన భక్తుల కు డేవిడ్ రిచర్డ్ దైవ సందేశాన్ని అందించారు. యేసయ్య ను దర్శనానికి బారులు దీరిన భక్తులు శిలువ ను ఊరేగింపు గా తీసుకొచ్చి ప్రార్ధనా మందిరంలో ప్రతిష్ఠించారు. ముందుగా వచ్చిన భక్తులు చర్చ్ ముందు భాగంలో గల శిలువ వద్ద కొబ్బరి కాయలు కొట్టి కొవ్వత్తులు వెలిగించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు డేవిడ్ రిచర్డ్, జైపాల్, శ్రీనివాస్‌లు ఆశీర్వ చనాలు అందజేశారు.





## ఉపాధ్యాయ బదిలీల్లో ఎస్జీటీలకు న్యాయం చేయండి

**అనధికారిక రేషనలైజేషన్ ఆపండి**

**పిఆర్టియూ టిఎస్ మెదక్ జిల్లా శాఖ విన్నపం**

**మెదక్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

అనధికారిక రేషనలైజేషన్ ఆపాలని పిఆర్టియూ టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సబ్బని శ్రీనివాస్, సుంకరి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఒక్క విద్యార్థి లేకపోయినా ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూత బడనియమని చెప్పిందన్నారు. కానీ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఇప్పుడు జరుగుతున్న ఎస్జిటి క్యాడర్ బదిలీల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో చాలా పాఠశాలల్లో ఖాళీలు చూపించడం లేదనీ అన్నారు. ఇది ఓ రకంగా రేషనలైజేషన్ కిందకే వస్తుందనీ, ప్రస్తుతం బదిలీల్లో ఆయా ఖాళీలు చూపించకుండా కనిపించకుండా రేషనలైజేషన్ చేస్తున్నారనీ అన్నారు. ఈ అనధికారిక రేషనలైజేషన్ ప్రక్రియ ను వెంటనే వీరమించుకొని జిల్లాలోని అన్ని ఖాళీ లను వెకెన్సి లిస్ట్ లో చూపించాలని తమ పక్షాన కోరినట్లు తెలిపారు. అలాగే ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీ కు సంబంధించి వెబ్ ఆప్షన్ ప్రక్రియను ఇంకొక రెండు రోజుల పాటు పొడిగించాలని విద్యాశాఖ అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర జిల్లా బాధ్యులు వెంకట్రాంరెడ్డి, ఎల్ మల్లారెడ్డి, తాళ్ల శ్రీనివాస్, ఇమ్మడి సంతోష్ కుమార్, సతీష్ రావు, శిరేగే చంద్రశేఖర్, రామకృష్ణ, అజయ్ గౌడ్ పంతులు రాజు, మ్యాడం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బీజేపీ విధానాలపై ఉద్యమిస్తాం

**కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తోన్న కేంద్రం**

**జులై 10న కార్మికుల కోర్కెల దినాన్ని జయప్రదం చేయండి**

**సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎ.మల్లేశం**



**మెదక్, జూన్ 30 (ప్రజాస్వరం) :**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత పదేళ్లుగా సాగించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎ.మల్లేశం అన్నారు. ఆదివారం స్థానిక కెవల్ కిషన్ భవనం లో ఏర్పాటు చేసిన సీఐటీయూ మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన ఎంపీలు పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేయక ముందే మతోన్మాదం, కార్పొరేట్ శక్తులకు లాభాలు ఒడిసి పట్టేందుకు రంగంలోకి దిగారని గుర్తు చేశారు. నేషనల్ మనిటైజేషన్ పైపు లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను లీజుకివ్వడం, అమ్మివేయడం, ప్రైవేటీకరణ చేయడంలోనే కనిపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాలో బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలం వేయడమే నిదర్శనమన్నారు. దుర్మార్గంగా కార్మికులను బలి పశువులు చేస్తూ లేబర్ కోడ్ లను అమలు చేస్తాం అన్నడమే నిధర్శం అన్నారు. కనీస వేతనం 26000 ల అమలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ చెల్లింపు, ఓపిఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం, కార్మికుల సమ్యలపై కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానాలకు అనుగుణంగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓ లను విడుదల చేసిందని, జీ ఓ లో కనీసం ఒక పైన కూడా వేతనం పెండలేదని మండిపడ్డారు. కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలంటే పోరాటాలను తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్మికుల కోర్కెలు దినం జులై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బస్వరాజు, కోశాధికారి కె.నర్సమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, సహాయ కార్యదర్శి బలమని, నాయకులు దాసు, ప్రవీణ్, శ్రీనాథ్, ముత్యం రాజు, సావిత్రి, యశోద, మంగా, వెంకట్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమల్ అసలు విధ్వంసం
# ముందుంది



'కల్కి' సినిమాలో అత్యంత ఆసక్తి రేకెత్తించిన పాత్రల్లో కమల్ హాసన్ చేసిన సుప్రీమ్ యాస్కిన్ క్యారెక్టర్ ఒకటి. రిలీజ్‌కు ముందు ఈ పాత్ర మీద మరీ అంచనాలేమీ లేవు.కానీ సినిమాలో దాని ఇంపాక్ట్ బాగానే కనిపించింది. ఐతే కమల్ పాత్రకు స్క్రీన్ టైం చాలా తక్కువ. మహా అయితే ఓ అయిదు నిమిషాలు మాత్రమే కనిపించి ఉంటాడేమో. దానికి రెండే రెండు సీన్లు పెట్టారు. కానీ ఆ రెండు సీన్లలోనూ సుప్రీమ్ యాస్కిన్ పాత్ర ప్రేక్షకులకు ఒక రకమైన భయం కలిగించింది.తొలి సన్నివేశంలో అక్కడున్నది కమల్ అన్న ఆలోచనే రాని విధంగా అస్థిపంజరం తరహాలో ఆ పాత్ర కనిపించింది. కానీ కమల్ తన గాత్రంతోనే ఆ పాత్ర పట్ల ఒక భయం కలిగేలా చేశాడు. చివరి సన్నివేశంలో ఆయన రూపం మారి కమల్‌ను గుర్తు పట్టేలా కనిపించింది. చివర్లో చెప్పిన డైలాగులు వింటే.. 'కల్కి-2'లో సుప్రీం యాస్కిన్ పాత్ర మీద అంచనాలు పెరుగుతాయనడంలో సందేహం లేదు. 'కల్కి' సినిమా పార్ట్-1లో కమల్ పాత్ర, దాని ప్రభావం తక్కువగానే ఉంటాయని ముందు నుంచే సంకేతాలు వచ్చాయి. ఆ పాత్ర సెకండ్ పార్ట్‌లో ఫుల్ లెంగ్త్‌లో ఉంటుందని.. సినిమా అంతా కమల్ కనిపిస్తారని యూనిట్ వర్గాలు చెప్పాయి. పార్ట్-1లో తక్కువ స్క్రీన్ టైంతోనే సుప్రీం యాస్కిన్ పాత్ర ఇంపాక్ట్ చూపించగలిగింది. కమల్ స్థాయి నటుడికి ఇలాంటి పాత్ర ఇచ్చి.. ఎక్కువ స్క్రీన్ టైం ఇస్తే ఆయన చెలరేగిపోతారనడంలో సందేహం లేదు. పార్ట్-1లో ప్రభాస్-అమితాబ్ బచ్చన్ పోరు ప్రేక్షకులకు మంచి కిక్ ఇచ్చింది.

# ఓటిటి బాట పట్టిన సుమంత్ సినిమా




లఅక్కినేని నాగేశ్వరరావు మనవడిగా ఇండస్ట్రీకి వచ్చిన సుమంత్ కెరీర్ ప్రారంభంలో చెప్పుకోదగ్గ మంచి సినిమాలే చేశాడు. డెబ్యూ మూవీ ప్రేమకథ ఫెయిలైనా సత్యం సూపర్ హిట్ తో పాటు గోదావరి విజయం మంచి అవకాశాలు తీసుకొచ్చింది. కమర్షియల్ గా ట్రై చేసిన గౌరీ, మహానంది లాంటివి సైతం థియేట్రికల్ రెవెన్యూలు తీసుకొచ్చాయి. ఆ తర్వాత వరస ఫ్లాపులు సుమంత్ ని పరిశ్రమకు దూరం చేశాయి. వైవాహిక జీవితంలో తలెత్తిన ఇబ్బందులు మరింత కృంగదీశాయి. దీంతో చాన్నాళ్ల పాటు నటనకు దూరంగా ఉండి 2017లో మళ్ళీ రావాతో సక్సెస్ అందుకుని తిరిగి ట్రాక్ లో పడ్డాడు. కట్ చేస్తే పరాజయాల పరంపర మళ్ళీ కొనసాగింది. సుబ్రమణ్యపురం కష్టం మీద గట్టెక్కగా ఇదం జగత్, కపటధారి డిజాస్టరయ్యాయి. ఎన్టీఆర్ బయోపిక్ లో వేసిన తాతయ్య పాత్ర పేరు తీసుకురాలేదు. సీతారామం, సార్ లో మంచి క్యారెక్టర్లు దక్కాయి. అనగనగా ఒక రౌడీ అనే మాస్ సినిమా ఒకటి తీశారు కానీ ఫస్ట్ లుక్ వదిలాక దాని పరిస్థితి ఏంటో దర్శక నిర్మాతలు చెప్పడమే మానేశారు. ఇదిలా ఉండగా సుమంత్ మరో కొత్త మూవీ అహం రీబూట్ థియేటర్ రిలీజ్ వద్దనుకుని ఓటిటి బాట పట్టింది. ఆహాలో జూన్ 30 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్టు ట్రైలర్ తో పాటు అధికారిక అప్డేట్ వచ్చేసింది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సుమంత్ లాంటి హీరోలు నటులకు డిజిటల్ రిలీజులే కరెక్ట్. జనాలు థియేటర్ కు రావాలంటే బలమైన కారణాలు, కంటెంట్ డిమాండ్ చేస్తున్నారు. అంతే తప్ప తెలుసు కదాని టికెట్లు కొనే పరిస్థితి లేదు.



## హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాలు

హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాలుమధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి డైరెక్టర్ సంపత్ నంది క్రియేట్ చేసిన హిట్ చిత్రం 'ఒదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్‌గా రూపొందిస్తున్న 'ఒదెల రైల్వే స్టేషన్-2 కోసం' కోసం తమన్నా చేతులు కలిపారు. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎగ్జైట్‌మెంట్‌ని పెంచింది. హై-బడ్జెట్, మల్టీ లాంగ్వేజ్ మూవీ ఇప్పుడు హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించింది. సినిమాలోని కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. టాప్ క్లాస్ యాక్షన్ డైరెక్టర్స్‌తో కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. ఇన్నోవేటివ్ స్టంట్స్, బ్రీత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఆడియెన్స్‌కి గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్నాయి. ఈ సన్నివేశాలు పెర్ఫెక్షన్, రియలిజంతో అద్భుతంగా చిత్రీకరించడానికి టీం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఈ యాక్షన్-ప్యాక్డ్ మూమెంట్స్‌కి ప్రాణం పోసేందుకు ఎక్స్‌పర్ట్ స్టంట్ కోఆర్డినేషన్ టీం పని చేస్తోంది. ఆడియన్స్‌కు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా కోసం తమన్నా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఆకట్టుకునే కథాంశంతో ఇంటెన్స్ యాక్షన్‌ని బ్లెండ్ చేయగల ఎబిలిటీ ఉన్న దర్శకుడు సంపత్ నంది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని సూపర్ విజన్ చేస్తున్నారు.

## జాతిరత్నాలు దర్శకుడికి
# ఏమైంది

మూడేళ్ళ క్రితం 2021 జాతిరత్నాలుతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు కెవి అనుదీప్ పేరు మాములుగా మారుమ్రోగలేదు. స్టార్ క్యాస్టింగ్ లేకుండా ముగ్గురు టాలెంటెడ్ ఆర్టిస్టులతో అతను పండించిన నవ్వులు బాక్సాఫీస్ దగ్గర కోట్లలో కనక వర్షం కురిపించింది. డెబ్యూ మూవీ పిట్టగోడను మర్చిపోయి అందరూ ఇదే అతని తొలి సినిమా అనేంతగా పాపులారిటీ వచ్చింది. తర్వాత తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ నుంచి పిలుపు రావడం, ప్రిన్స్ తెరకెక్కించడం జరిగిపోయాయి. అది ఫ్లాప్ కావడం అనుదీప్ మీద గట్టి ప్రభావమే చూపించింది. ఇదంతా జరిగి రెండు సంవత్సరాలు దాటేసింది.ఈ మధ్య అనుదీప్ నటుడిగా ఎక్కువ కనిపిస్తున్నాడు. మ్యాడ్, కల్కి 2898 ఏడిలో ఆ దర్శకులు స్నేహితులు కావడంతో చిన్న క్యామియోలు చేశాడు. వీటికి ముందు వేరే దర్శకుడితో తన రచనలో ఫస్ట్ డే ఫస్ట్ షో రాసి పవన్ కళ్యాణ్ అభిమానులను టార్గెట్ చేసుకుంటే అదేమో సూపర్ ఫ్లాప్ అయిపోయి నిరాశ మిగిలించింది. ప్రస్తుతం అనుదీప్ ఏ హీరోకి కమిట్ కాలేదు. ముందు వెంకటేష్ తో ప్రయత్నించాడు. కుదరలేదు. స్టోరీ లైన్ నచ్చినా ఎందుకో ప్రాజెక్టు ముందుకెళ్ళలేదు. తర్వాత రవితేజ సానుకూలంగా విన్నాడు. ఇది సితార సంస్థలో ప్లాన్ చేశారు. అఫీషియల్ లాంచ్ జరగలేదు. చిరంజీవికి ఒక స్టోరీ రెడీ చేస్తే ఆయనకూ పాయింట్ నచ్చిందట కానీ గ్రీన్ సిగ్నల్ వచ్చే దాకా మెగాస్టార్ మూవీకి గ్యారెంటీ ఉండదు. ఇదంతా ప్రిన్స్ ఫలితం ప్రభావమా అంటే చెప్పలేం. అదేమీ మరీ బాలేని సినిమా కాదు. శివ కార్తికేయన్ ఇమేజ్ కి ఆ జోకులు సూటవ్వక జనం రిసీవ్ చేసుకోలేదు.



# కమిటీ కుర్రోళ్ళ ప్రేమ గారడీ..



కమిటీ కుర్రోళ్ళ ప్రేమ గారడీ..'అమ్మాయికి మనసులోని ప్రేమను చెప్పాలంటే, ఆమె ఆ ప్రేమకు వెంటనే ఎస్ చెప్పాలంటే సాధారణ విషయం కాదు.. మరీ పుట్టి పెరిగిన పల్లెటూర్లో అయితే ఎవరెక్కడ చూస్తారోనని అమ్మాయి, అబ్బాయి ప్రేమ ఊసులు చెప్పుకోవటం మరీ కష్టం. అలాంటి కష్టాన్ని హాయిగా అనుభవిస్తోన్న కుర్రాడు మనసులోని 'ప్రేమ గారడీ..'ని నచ్చిన అమ్మాయికి ఎలా చెప్పాడనేది తెలుసుకోవాలంటే విడుదలకు సిద్ధమవుతోన్న 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్‌తో మేకర్స్ అనుకున్న సమయానికి కన్నా ముందే సినిమా షూటింగ్‌ని పూర్తి చేయటం విశేషం. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఇటీవల ఈ సినిమా నుంచి 'ప్రేమ గారడీ..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని 'ప్రేమ గారడీ..' పాటను కిట్టు విస్సాప్రగడ రాయగా, అర్మాన్ మాలిక్ పాడారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతుంది. రీసెంట్‌గా రిలీజైన 'గొర్రెలా..' అంటూ పాటకు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది అని చిత్ర యూనిట్ తెలిపింది.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154